డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి-హిందూపురం

2023-24 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించినట్లు ఎన్ఎస్‌పిఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి పేర్కొన్నారు. సోమవారం ఆమె అడ్మిషన్‌లకు సంబందించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 19 నుంచి 24 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. 22 వ తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని, 26 నుంచి 30 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. జూలై 3 వ తేదీన కళాశాలల కేటాయింపు జరుగుతుందన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈనెల 21 వ తేదీన కళాశాలలో సింగిల్ మేజర్, ఆనర్స్ డిగ్రీ కోర్సులతో పాటు రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం గురించి కళాశాల ప్రాంగణంలో అవగాహనా సదస్సు నిర్వహిస్తామన్నారు. మేజర్, మైనర్ సబ్జెక్టుల ఎంపిక చేసుకునేందుకు విద్యార్థులకు ఈ సదస్సు ద్వారా పూర్తి అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులకు కళాశాలలోనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

స్పందన అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ అరుణ్ బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్.చేతన్, డిఆర్ఒ కొండయ్య, ఆర్‌డిఒ భాగ్యరేఖ, గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 239అర్జీలను స్వీకరించారు. అనంతరం డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడం అత్యంత కీలకమన్నారు. గ్రీవెన్స్ పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సకాలంలో పరిష్కరించడం ముఖ్యమని అన్నారు. ఆయా శాఖల అధికారులు గ్రీవెన్స్ పరిష్కారం పై ప్రతిరోజు మానిటర్ చేయాలన్నారు. జులై 1 నుండి ఆగస్టు 1 వరకు జిల్లా లో నిర్వహించే జగనన్న సురక్ష పథకానికి సంబందించి జూన్ నెల 24 నుండి 30 వరకు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలన్నారు. సచివాలయాల పరిధిలో నిర్వహించే క్యాంపుల నిర్వహణపై ప్రత్యేక ప్రణాళికలు చేపట్టాలని ఆర్డీవోలు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఒలను ఆదేశించారు.ఈ నెల 24 నుండి 30 వరకు వార్డు,గ్రామ సచివాలయ పరిధిలోని ప్రతి ఇంటింటికీ వాలంటర్ల, సచివాలయ సిబ్బంది వెళ్లి వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం ఉందో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఒ విజయ్ కుమార్, హౌసింగ్ పీడీ చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, డిపిఒ విజయ్ కుమార్, డిఎంహెచ్ఒ కృష్ణారెడ్డి, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పీడీ రామాంజనేయులు, సాంఘిక సంక్షేమ శాఖ శివరంగ ప్రసాద్, బీసీ సాంఘిక సంక్షేమ శాఖ డిడి నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కొనలేం.. తినలేం...

ధర అమాంతం పెరిగిపోవటంతో చికెన్‌ను కొనలేం.. తినలేం అన్న పరిస్థితి ఏర్పడింది. వేసవికాలం కావడంతో చికెన్ ధరలు కొండెక్కాయి. దాదాపు 25 రోజుల నుంచి చికెన్ ధరలు పైపైకి పోతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు చికెన్ తినడానికి జంకుతున్నాయి. మటన్ ధరలు ధరలు ఆకాశాన్నంటడంతో ఎక్కువమంది మాంసం ప్రియులు చికెన్ తినడానికే ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో చికెన్ ధరలు కూడా ఆమాంతం పెరగడంతో మాంసాహారం వండుకుని తినడానికి సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు వెనకడుగు వేస్తున్నాయి.

కొండెక్కిన చికెన్ ధర..!
వ్యాపారాలు లేక దుకాణాలు వెలవెల

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఆత్మకూరు మండల వ్యాప్తంగా కిలో చికెన్ స్కిన్‌తో రూ.260, స్కిన్‌లెస్ రూ.280 ధర పలుకుతోంది. ఎండల వేడికి కోళ్లు చనిపోతుండంతో డిమాండ్‌కు తగ్గ సరఫరా లేకపోవడంతో చికెన్ ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. మూడు నెలల నుంచి కిలో చికెన్ రూ.100 నుంచి రూ.140 వరకూ పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఒక్కసారిగా కిలో చికెన్ రూ.260 పలకడంతో కొనడానికి మాంసం ప్రియులు జంకుతున్నారు. సాధరణంగా మార్కెట్లో ఒక్కో చికెన్ దుకాణంలో రోజుకు 100 నుంచి 150 కిలోలు అమ్మకాలు జరిగేవి. ధర పెరగడంతో 30 నుంచి 50 కిలోలు మాత్రమే అమ్ముడుపోతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. మధ్యాహ్నం నుంచి కిలో చికెన్ రూ.20 తగ్గించినా కొనుగోలుదారులు ముందుకు రావడంలేదని వ్యాపారులు వాపోతున్నారు. రాష్ట్రంలో కోళ్ల ఫారాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నా వేసవిలో ఎండ తీవ్రతకు బ్రాయిలర్ కోళ్లు తట్టుకోలేక మృత్యువాత పడుతుండడంతో ఫారాల సంఖ్య తగ్గుతోంది. కర్నాటక రాష్ట్రంలో కాస్త ఎండ తీవ్రత తక్కువగా ఉండడంతో బ్రాయిలర్ కోళ్ల పెంపకం ఎక్కువగా ఉంటుంది. దేవనహళ్లి, బళ్లారి వంటి ప్రాంతాల నుంచి కోళ్లను దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు తెలిపారు. గతంతో పోలిస్తే కోళ్లకు వేసే దాణా ధరలు పెరిగాయి. సోయా, మొక్కజొన్న, సజ్జలను మిశ్రమం చేసి దాణాగా తయారు చేసి కోళ్లకు అందిస్తారు. ప్రస్తుతం 50 కిలో బస్తా రూ.2500 ఉండగా, గతే ఏడాది రూ.1800 ఉండేది. దాణా ధర పెరగడంతో పాటు వేసవిలో కోళ్ల డిమాండ్ తగ్గ సప్లయ్ లేకపోవడంతో చికెన్ ధరలు కూడా రోజురోజుకూ పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు.

చికెన్ కొనలేకపోతున్నాం..

ఒక్కసారిగా ధరలు పెరగడంతో చికెన్ కొనలేకపోతున్నాం. చికెన్‌కి బదులు పప్పన్నంతోనే సర్దుకుపోతున్నాం. రోజూ పనికి పోతే రూ.250 నుండి రూ.300 వరకూ కూలి ఇస్తున్నారు. రోజంతా పని చేస్తే చికెన్‌కే సరిపోయే పరిస్థితి తలెత్తింది. మిగిలిన సరుకులు ఎలా కొనాలో అర్థం కాక చికెన్ కొనడమే బంద్ చేశాం.

బాషా,
ఆత్మకూరు

వ్యాపారం లేక నష్టపోతున్నాం..

ఎండ వేడిమికి కోళ్ల ఉత్పత్తి తగ్గింది. దీంతో చికెన్ ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. మార్కెట్లో లైవ్ కోడి ధర రూ.230పైనే ఉంది. ఇలాంటి సమయంలో ధరలు పెరగడం మామూలే. ధరలు పెరగడంతో చికెన్ కొనేందుకు జనాలు రావడం లేదు. మధ్యాహ్నం కిలోపై రూ.20 తగ్గించినా ఎవరు కొనడం లేదు. ఫలితంగా రోజూ వ్యాపారంలో నష్టపోతున్నాం.

ఆనంద్,
చికెన్ వ్యాపారి

ఇష్టపడి చదవండి

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థికి పుస్తకాలు అందజేస్తున్న ఛైర్‌పర్సన్

ఇష్టపడి చదివితే విద్యార్థులు ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అన్నారు. సోమవారం పట్టణంలోని 31వ వార్డులో జగనన్న విద్యా కానుక, ఆణిముత్యాల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వార్డు కౌన్సిలర్ చిన్నమ్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతు విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి సాధించాలన్న తపన,పట్టుదల, కృషి, ఏకాగ్రత చదివితే ఎంతటి విజయాన్ని అయిన సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీరాములు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు, చేనేతకార్మికులు

చేనేత పరిశ్రమను ఆదుకోండి

చేనేతకార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజనేయులు డిమాండ్ చేశారు. చేనేతల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో చేనేత జాతీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పోలా రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1.30 లక్షల చేనేత మగ్గాలు ఉండేవన్నారు. పాలకులు అధికారుల నిర్లక్ష్యం వల్ల 11 రకాల చేనేతల చట్టాన్ని అమలు జరగలేదన్నారు. పవర్ లూమ్స్‌లో వాటి తయారీకి అధికారులు వత్తాసు పలుకుతూ ఆ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. చేనేతలకు జిఎస్‌టిని పూర్తిగా మినహాయించాలని, చేనేతల పిల్లలను ఏడవ తరగతి నుంచి పీజీ వరకు ప్రభుత్వమే చదివించాలని, చేనేతల కోసం చేసిన చట్టాన్ని పగడ్బందీగా అమలు చేసి 11 రకాల వస్త్రాలు పవర్ లూమ్ లో తయారీని అరికట్టాలని డిమాండ్ చేశారు. చేనేతలు నేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, చేనేతలకు ముద్ర రుణాలు అందించాలని, పెరిగిన వార్పు రేషం పై సబ్సిడీని 30 శాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని, ప్రతి చేనేతకు రెండు సెంట్ల స్థలం ఇచ్చి గృహాలు నిర్మించాలని ప్రతి చేనేతకు ఆంక్షలు లేకుండా పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గట్టి రవిప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవివర్ధన్, జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్, చేనేతసంఘం నాయకులు రాజశేఖర్, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-హిందూపురం

ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులందరికి ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాబావలి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో సోమవారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామంటు ఒక పక్క చెబుతూ మరో పక్క ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. మూడు సంవత్సరాలుగా ఇంటర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఇవ్వడం లేదన్నారు. తాజాగా ఈ విద్యా సంవత్సరం ఇంటర్ బోర్డు అధికారులు పాఠ్య పుస్తకాలను విద్యార్థులు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాఠ్య పుస్తకాలు అందించక పోతే ఇంటర్ విద్యార్థులు ఏ రకంగా చదువుకోవాలని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నామంటూ గొప్ప గొప్ప మాటలు చెప్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించక పోగా విద్యార్థులు ఫీజులు ద్వారా కట్టిన ఇంటర్ విద్యామండలి నిధులను సైతం నాడు-నేడు పథకానికి మళ్లించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వెంటనే ఇంటర్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు పాఠ్య పుస్తకాలను ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జయచంద్ర, చంద్రశేఖర్, హర్షకుమార్, భగత్, వినోద్, నవీన్, లిఖిత్, మహేష్, ఇంతియాజ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సర్కిల్‌లో ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రైతుసంఘం జిల్లా నాయకులు పెద్దన్న

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకులు జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని రైతులతో కలిసి పోతులనాగేపల్లి సచివాలయ అధికారి పూర్ణిమకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ ధర్మవరం మండలంలో ఇటీవల కురిసిన గాలివాన బీభత్సానికి రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవడంతో పాటు నాణ్యమైన విత్తన వేరుశెనగను సబ్సిడీతో అందజేయాలని డిమాండ్ చేశారు. అలాగే బలవంతపు భూసేకరణ ఆపాలని, ప్రస్తుతం భూమి విలువను బట్టి 2013 భూసేకరణ చట్టాన్ని అమలుచేయాలని, రసాయనిక ఎరువులను సబ్సిడీతో ఇవ్వాలని, పట్టుగూళ్ళ రైతులకు పెండింగ్లో ఉన్న ఇన్సెంటివ్ ఇవ్వాలని, పాడిరైతులకు ప్రభుత్వం చెప్పిన విధంగా రూ. 4 ఇన్సెంటివ్ ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని రైతులు అన్ని రకాల రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్చేశారు. రైతులు పండించిన పంటకు 50శాతం గిట్టుబాటు ధరకల్పించాలని 8వ విడత భూపంపిణీలో అర్హులైన రైతులకు భూపంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందించిన వారిలో రైతుసంఘం మండల ఉపాధ్యక్షుడు శ్రీరాములు, రైతు ఆదెప్ప, తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులను పరిష్కరించండి : ఎస్పీ

పుట్టపర్తి రూరల్: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి ఆదేశించారు. పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ నిర్వహించిన "స్పందన"లో 56 అర్జీలు అందాయి. పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. కార్యక్రమంలో ఎఎస్పీ విష్ణు, దిశ డిఎస్‌పి వర ప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

హిందూపురం : బాపట్ల జిల్లా ఉప్పలవారి పాలెంలో బీసీ వర్గానికి చెందిన బాలుడు అమర్నాథ్‌ను పాశవికంగా హత్య చేసిన వైసీపీ వర్గీయులను కఠినంగా శిక్షించాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే బాలకృష్ణ నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో అమర్నాథ్ మృతికి మౌనం పాటించి నివాళు లర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ వర్గీయులు క్రూరంగా ప్రవర్తించి అమర్నాథ్‌ను పెట్రోల్ పోసి సజీవదహనం చేయడం చాలా దుర్మార్గమన్నారు. బాలుడి హత్య చేసిన వారిని పోలీసులు ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు.ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రమేష్ కుమార్, శివకుమార్, అమార్నాథ్, పరిమళ, పూలకుంట సర్పంచి మంజూనాథ్ పాల్గొన్నారు.

పునాదికే పరిమితమైన రాళ్లపల్లి హెల్త్ సబ్‌సెంటర్

పునాదికే పరిమితమైన హెల్త్‌సెంటర్ భవన నిర్మాణ పనులు

ప్రజాశక్తి గుడిబండ

గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పంచాయతీకి ఒక హెల్త్ సబ్ సెంటర్ ను మంజూరు చేస్తూ ఒక్కొక్కభవనాల నిర్మాణ కోసం రూ. 17 .50 లక్షల రూపాయలను విడుదల చేసింది. ఈ పనులు చేయడానికి స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధులకు అప్పగించడంతో ఆ పనులను వారు తమకు ఇష్టం వచ్చిన గుత్తేదారులకు కమిషన్లు దండుకొని అప్పగించినట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. కొన్నిచోట్ల ఈ పనులు అధికారుల నిర్లక్ష్య కారణంగానో లేదా ప్రజాప్రతినిధులు లేదా గుత్తే దారుల అలసత్వ కారణంగానో నత్త నడకన సాగుతున్నాయి. మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో గతంలో ఒక హెల్త్ సబ్ సెంటర్ ఉండేది. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ గ్రామానికి నూతనంగా ఒక హెల్త్ సబ్ సెంటర్ ను మంజూరు చేసింది. ఆ సబ్ సెంటర్ భవన నిర్మాణం కోసం రూ. 17.50 లక్షల నిధులను విడుదల చేసింది. ఆ పనులను ఏ అనుభవం లేని స్థానికంగా ఉన్న ఓగుత్తేదారునికి ఓ ప్రజా ప్రతినిధి అప్పగించారు. అయితే ఆ గుత్తేదారుడు ప్రారంభంలోని భవనానికి పునాది వేయకుండానే నిర్మాణం పనులు చేపట్టగా గ్రామస్తులు అడ్డుకున్నారు. ఆ గుత్తేదారుడు ప్రభుత్వం నుంచి ఇప్పటికే 420 బస్తాల సిమెంటును తీసుకొని పునాది వరకు పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణం కోసం పునాది వేసి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదు. దీంతో స్థానిక ప్రజలు ఈ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మోక్షం ఎప్పుడు కలుగుతుందో అని చర్చించుకుంటున్నారు. సంబందిత గుత్తేదారుడు మాత్రం తనకు ఈ పనులు చేయడానికి ఇష్టం లేదని ఎవరైనా చేసుకోండని స్థానికంగా ఉన్న కొంతమంది నాయకులతో చెప్పి బెంగళూరుకు వెళ్లినట్లు తెలిసింది. ఈ విషయంపై అధికారులు మాత్రం కొన్ని అనివార్యకారణాలవల్ల పనులు ఆలస్యమయ్యాయని గుత్తేదారుడు త్వరలోనే పనులు ప్రారంభిస్తారని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్లు మంజూరు చేస్తూ వాటి నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు నిధులు విడుదల చేస్తుండగా ఆ నిధులు పలువురు అధికారుల నిర్లక్ష్య కారణంగానో ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్య కారణంగానో దుర్వినియోగం అవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమిషన్ల కోసం కక్కుర్తి పడి పలువురు ప్రజాప్రతినిధులు ఎలాంటి అనుభవం లేని గుత్తేదారులకు పనులు అప్పగించడంతో పనులు ముందుకు సాగడం లేదన్న ఆరోపణలు వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు.

వివరణ : హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణ పనుల జాప్యంపై అసిస్టెంట్ ఇంజనీర్ సంజనను వివరణ కోరగా కొన్ని అనివారకారణాలవల్ల గుత్తేదారుడు బెంగుళూరుకు వెళ్లారని చెప్పారు. అతనితో తాను హెల్త్ సెంటర్ భవన నిర్మాణం గురించి చర్చించానని త్వరలోనే వచ్చి పనులు ప్రారంభిస్తారని గుత్తేదారుడు చెప్పారని తెలిపారు. పనుల కోసం ఇప్పటికే 420 బస్తాలు సిమెంటును కూడా సరఫరా చేసినట్లు ఆమె వివరించారు.

వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి

ప్రజాశక్తి. నల్లమాడ

వడ్డెర్లకు వచ్చే ఎన్నికల్లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని వడ్డెర సంఘం నాయకులు కృష్ణమూర్తి, దలవాయి వెంకటనారాయణ కోరారు. విజయవాడలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర అంశంపై టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయులు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జిల్లాకు చెందిన వడ్డెర సంఘం నాయకులు అనంతపురానికి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి బోర్ వెల్స్ అసోసియేషన్ అధ్యక్షులు దలవాయి వెంకటనారాయణ, సత్య సాయి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు జెరిపిడి కృష్ణమూర్తి, సిమెంట్ పోలన్న, వడ్డే పెద్ద మారెప్ప, దండగల మారప్ప, పల్లపు శ్రీరాములు తదితరులు చంద్రబాబునాయుడుని కలిశారు. వచ్చే ఎన్నికల్లో వడ్డెర్లకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఈసందర్భంగా వారు చంద్రబాబును కోరారు.



భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య సదస్సులో పాల్గొన్న నాయకులు

బోరు వేయిస్తున్న అధికారులు

వానవోలులో తాగునీటి సమస్య పరిష్కారం

గోరంట్ల రూరల్: మండల పరిధిలోని వానవోలు గ్రామపంచాయతీలో సోమవారం ఎంపిపి నిధులతో తాగునీటి కోసం బోరువేశారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే శంకరనారాయణ గ్రామంలో పర్యటించగా స్థానికులు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎంపిపి ప్రమీల మూర్తి ఎంపిపి నిధులతో పంచాయతీలో తాగునీటి కోసం బోరు వేయించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఘునాథగుప్తా, సింగిల్‌విండో అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సర్పంచి శ్రీరాములు, ఉపసర్పంచి బుల్లెట్ బాబు, ఎంపిటిసి శ్రీనివాసులు, డీలర్ రాఘవేంద్రస్వామి, ప్రజలు పాల్గొన్నారు.

21న వాహనాల వేలం

నల్లచెరువు : మండల పరిధిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన వాహనాలను ఈ నెల 21వ తేదీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో వేలం వేస్తామని ఎస్‌ఐ వరలక్ష్మి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ముందుగా 10% ధరావతు చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని ఎస్ఐ సూచించారు.

రేపు అంతర్జాతీయ యోగా దినోత్సవం

ధర్మవరం టౌన్ : స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఈ నెల 21వ తేదీ నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ధర్మవరం యోగా అసోషియేషన్ అధ్యక్షుడు గాజుల సోమేశ్వరరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి 7 గంటల వరకు యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తామని, ప్రజలు పాల్గొనాలని కోరారు.

పిఎం కిసాన్‌కు ఈకేవైసీ తప్పనిసరి

ఓబుళదేవరచెరువు : పిఎం కిసాన్ కోసం ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించు కోవాలని ఎఒ ఎస్.ఇలియాజ్ అహ్మద్ తెలిపారు. ప్రతి రైతు సంబంధిత ఆర్‌బికెకి వెళ్లి రెండు మూడు రోజుల్లో ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

పోలీసులకు అవగాహన

పుట్టపర్తి రూరల్: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అల్లర్లు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం జిల్లా పరేడ్ మైదానంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు పుట్టపర్తిలోని పోలీస్ పరేడ్ మైదానంతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ సబ్ డివిజన్లలో విడతల వారీగా "మాబ్ ఆపరేషన్"పై డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ సిబ్బందికి రోజు వారి విధులు, వీధులు/ రోడ్లపై గుమికూడిన జనాలను ఎలా చెదరగొట్టాలి, హెచ్చరికలు ఎలా జారీ చేయాలి, స్వీయ రక్షణ జాగ్రత్తలు, గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకెళ్లడం, తదితర విషయాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. మొదటి రోజు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పలువురు పోలీసులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

తలుపుల: తలుపుల-2వ అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం జన భాగీ దారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దీప మాట్లాడుతూ మూడేళ్లపైబడిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహ్వానించి పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యకర్తలు, ఆయాలు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల కు పంపించడం వల్ల పిల్లల్లో క్రమశిక్షణ అలవడుతుందని, ఆట పాటలతో అక్షరాలను గుర్తిస్తారన్నారు. పిల్లలు విద్య పట్ల ఆసక్తి చూపిస్తారన్నారు. కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని 10 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

26న 'భవిష్యత్తుకు గ్యారెంటీ' బస్సుయాత్ర

మడకశిర : ఈ నెల 26వ తేదీ నియోజకవర్గంలో జరిగే భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని కళ్లుమర్రి సర్పంచి గంగమ్మ నాగరాజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి నాగరాజు తెలిపారు. కళ్లుమర్రి పంచాయతీలో సోమవారం నాగరాజు అధ్యక్షతన టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సి.కొడికేపల్లి, మనూరు, కళ్లుమర్రి పంచాయితీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్ సీఐగా రామయ్య.

పుట్టపర్తి రూరల్ : పుట్టపర్తి రూరల్ సీఐగా రాగిరి రామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూలు సిఐడి విభాగంలో సీఐగా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఆయన సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మాధవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. అనంతరం కొత్తచెరువు సర్కిల్ కార్యాలయం వెళ్లగా సిబ్బంది సాదర స్వాగతం పలికారు. పలువురు కొత్తచెరువు, పుట్టపర్తి అధికారులు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మండల సర్వేయర్‌గా ప్రభంజన్ రెడ్డి

కదిరి అర్బన్ : నూతన మండల సర్వేయర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రభంజన్‌రెడ్డి ఆర్డిఓ రాఘవేంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో ఈయన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని గుమ్మగట్టు మండల సర్వేయర్‌గా విధులు నిర్వహించారు. బదిలీల్లో భాగంగా కదిరి మండల సర్వేయరుగా సోమవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ ఉన్న మండల సర్వేయర్ షహతాజ్ సత్యసాయి జిల్లా భూమి కొలతల సర్వే కార్యాలయంలో టాస్క్ ఫోర్స్‌కు బదిలీ అయ్యారు. నూతన సర్వేయర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు విధిగా అందించాలి

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు విధిగా అందించాలని కలెక్టర్ అరుణ్ బాబు సూచించారు. కలెక్టర్ సోమవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తదుపరి మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ బండి శేషన్న ద్వారా అడిగి తెలుసుకున్నారు. తదుపరి కౌన్సిల్ హాలులో విలేజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, అమినాష్ లకు, హౌసింగ్ సిబ్బందికి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. తదుపరి కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటి నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 20వేలు అదనంగా ప్రకటించిందని ఆ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు త్వరితగతింగా అధికారులు పూర్తి చేయాలని వారు ఆదేశించారు. జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి ఆ కార్యక్రమం ప్రయోజనాలను వివరించాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిదేనని తెలిపారు. అంతకుమునుపు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి మర్యాద పూర్వకంగా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇళ్ళ నిర్మాణంలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా, అన్ని వసతులను ఉండే విధంగా అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది సహాయ సహకారాలతో పూర్తి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. లబ్ధిదారుల ద్వారా ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణంలో తలెత్తే సమస్యలను, పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో తిప్పే నాయక్, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, హౌసింగ్ పీడీ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, స్థానిక డి ఈ మునీశ్వర నాయుడు, ఏఈ బాలాజీ, తాసిల్దార్ యుగేశ్వరీ దేవి, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, తదితర అధికారులు పాల్గొన్నారు.

'నేతన్ననేస్తం'పై అపోహలొద్దు

'నేతన్న నేస్తం' పథకంపై అపోహాలు వద్దని కలెక్టర్ అరుణ్‌బాబు స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న కలెక్టర్‌ను సోమవారం టిడిపి నాయకులు కలిసి చేనేత కార్మికుల సమస్యలను వివరించారు. దీంతో స్పందించిన కలెక్టర్ నేతన్న నేస్తం పథకానికి ప్రజాప్రతినిధుల సంతకాలు అవసరం లేదని, ఇంటిలో మగ్గం ఉంటే నేతన్ననేస్తం పథకానికి అర్హులుగా పరిగణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫణికుమార్, పురుషోత్తంగౌడ్, పరిశే సుధాకర్. భీమనేని ప్రసాద్ నాయుడు, శిలామూర్తి, రాళ్లపల్లి షరీఫ్, కేశగాల్ల శ్రీనివాసులు, మాదనసుబ్బయ్య, అనిల్, తోట వాసుదేవ పాల్గొన్నారు.

కలెక్టర్ అరుణ్ బాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి, అంజి దంపతులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

కులం, మతం, వర్గం పార్టీలకు అతీతంగా అర్హులందరికీ లబ్ధి చేకూరేలా జగన్ పాలన చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని షహమీరియా స్ట్రీట్ సచివాలయం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరికి నజిమున్నిసా సాదిక్ వార్డు, 25వ వార్డు పరిధిలోని బాషు స్ట్రీట్, నాగరాజు స్ట్రీట్, శెట్టి సాబ్ స్ట్రీట్, పట్నం గౌస్‌మోయిద్దీన్ స్ట్రీట్, అలిసాబ్ స్ట్రీట్, డమ్మ ఖరిం స్ట్రీట్, యాఖుబ్ ఖాన్ స్ట్రీట్, బోరుగుల ఖాజా స్ట్రీట్‌లలో సోమవారం ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి స్థానికులు పూలమాలలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకీర్, ఇస్మాయిల్, ఫైజుల్లా, మున్సిపల్ కమిషనర్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపిపిలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, జెసిఎస్ ఇన్‌ఛార్జులు, సర్పంచిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, కన్వీనర్లు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

కదిరి పట్టణంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం : వైసిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని గౌడనకుంట గ్రామంలో సోమవారం ఆయన సర్పంచి గిరిజ సదానంద్‌గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం జగన్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీలు లలితమ్మ, కృష్ణమూర్తి, జడ్పిటిసి సారక్క నరసింహమూర్తి, ఎంపిటిసి రాజు, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ నళిని రంగేగౌడ్, డైరెక్టర్ వీరక్యాతప్ప గగన తనువీర్ గౌడ్, ఎంపిడిఓ మూనిస్వామి, నాయకులు, వివిధ శాఖల అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజల అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

సోమందేపల్లి : మండల పరిధిలోని పందిపర్తి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సుజల స్రవంతి మదర్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఎమ్మెల్యే శంకరనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడ మే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల వద్దకు తాగునీటిని సరఫరా చేయడానికే పందిపర్తి గ్రామం లో సుజల స్రవంతి పథకం ప్లాంటును ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగరాజురావు, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి సర్పంచి ఎర్రమ్మ, వైసిపి నాయకులు లక్ష్మీనరసప్ప, గజేంద్ర, గుడిపల్లి నాగరాజుస్వామి, శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పింఛను ఇప్పించండి సారూ..

సోమందేపల్లి: నాలుగుళ్లుగా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగి అలసిపోయామని మీరైనా కరుణించి పింఛన్ ఇప్పించాలని, లేకుంటే ఆత్మహత్య శరణ్యమని స్థానిక వినాయక నగర్‌కు చెందిన దివ్యాంగులు రామాంజనేయులు, గంగాధర్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు సబ్ కలెక్టర్ కార్తీక్ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ పాల్గొన్నారు. పక్షవాతంతో రామాంజనేయులుకు కాళ్లు పడిపోగా గంగాధర్‌కు చేతులు, నోరు, పనిచేయవు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ వైద్యాధికారుల నిర్లక్ష్యంతో సదరం సర్టిఫికెట్లలో సున్నా శాతం అంగవైకల్యం ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో నమోదవడంతో పింఛన్ మంజూరు కాలేదని వాపోయారు. దీంతో స్పందించిన సబ్ కలెక్టర్ తక్షణమే చరవాణి ద్వారా వైద్య సిబ్బందితో సంప్రదించి వారి సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జూలైలో జరిగే సదరం క్యాంపునకు హాజరుకావాలన్నారు.

సబ్ కలెక్టర్ కార్తీక్‌కు మొరపెట్టుకుంటున్న దివ్యాంగుడు

క్యూ కట్టిన అర్జీదారులు

స్పందన కార్యక్రమానికి అర్జీదారులు అధిక సంఖ్యలో క్యూ కట్టారు. భూసయ్యగారిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందించారు. అలాగే పలువురు రెవెన్యూ సమస్యలపై అర్జీలు అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీవో నాగరాజురావు, వైద్యాధికారి నరేష్, వ్యవసాయ అధికారిణి కవితా రాణి, ఎంఇఒ ఆంజనేయులునాయక్, హౌసింగ్ ఏఈ నారాయణ రెడ్డి, విద్యుత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విద్యార్థిని సన్మానిస్తున్న బంజారా నాయకులు

నీట్‌లో జ్యోతిలాల్ చౌహాన్ సత్తా

కదిరి అర్బన్ : నీట్-2023 ఫలితాల్లో పట్టణానికి చెందిన వెటర్నరీ డాక్టర్ ఏడీ శ్రీరాము లు నాయక్, ఆశాబాయి అడ్వకేట్ దంపతుల కుమారుడు జ్యోతిలాల్ చౌహాన్ జాతీయ స్థాయిలో (705/720మార్కులు) 119వ ర్యాంక్, ఎస్‌టీ క్యాటగిరీలో 1వ ర్యాంక్ సాధించాడు. దీంతో చౌహాన్‌ను సోమవారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భూక్యా అనిల్‌నాయక్ ఆధ్వర్యంలో శాలువా, పూలబొకేతో సన్మానించారు. జ్యోతిలాల్ చౌహాన్ మాట్లాడుతూ పీజీ చేసి పేదలకు మంచి వైద్యం అందిస్తానన్నారు. అలాగే ఉపాధ్యాయులు భూక్యా అనిల్‌నాయక్, చిట్టిబాయి కుమారుడు భూక్యా సాయిమహేష్ నాయక్ తెలంగాణలో ఇంటర్‌లో 973 మార్కులు సాధించడంతో శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, ప్రధా న కార్యదర్శులు బాలాజీనాయక్, ఇంద్రావత్, రామునాయక్, అనిల్, చిట్టిబాయి, శ్రీనివాసులు, వెటర్నరీ డాక్టర్ శ్రీరాములు, ఆశాబాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, వైస్ ప్రెసిడెంట్ శంకర్, లైబ్రరియన్ లక్ష్మీనాయక్ పాల్గొన్నారు.

అడ్డూ అదుపూలేని 'చోళ' ఫైనాన్స్ ఆగడాలు

కదిరి అర్బన్ : పట్టణంలోని 'చోళ మండల' అనే ఓ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుణం పొందే ముందు ఎలాంటి నిబంధనలు తెలుపకుండా తీసుకున్న తరువాత లేనిపోని నిబంధనలతో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారనిచిరు వ్యాపారులు వాపోతున్నారు. రుణం కోసం దరఖాస్తు చేసుకున్న పుటి నుంచే వడ్డీ వసూలు చేస్తున్నారని మరి కొందరు పేర్కొంటున్నారు. ఆన్‌లైన్ లావాదేవీలు చేస్తే ఎవరు చేయమన్నారని దబాయిస్తారని, లోన్ గడువు తేదీ చెప్పకుండా చెక్ బౌన్స్ చేసి ఫైన్ వసూలు చేస్తున్నారని మండిపడుతున్నారు.

వివరణ : చోళ ఫైనాన్స్ మేనేజర్ త్రివిక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా కష్టమర్ల అవసరాన్ని బట్టి రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రుణము తీసుకున్న వ్యక్తికి ప్రారంభంలో ఎన్ని కంతులు చెల్లించాలో ముందస్తుగా నిర్ధారించినట్లే చివరి వరకు ఉంటాయన్నారు.

రాష్ట్రంలో పోలీసువ్యవస్థ విఫలం: టిడిపి

కదిరి టౌన్ : రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఘోరంగా వైఫల్యం చెందిందని అధికార పార్టీ నాయకుల ఆగడాలు మితిమీరాయని, డిజిపిలు కళ్లుండి చూడలేకపోతున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పట్టణంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ సైకో పాలన సాగిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలపై దాడులకు పాల్పడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో పేట్రేగిన దాదాగిరి, రౌడీయిజంపై పోలీసు వ్యవస్థ చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో రౌడీల రాజ్యం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్రలో జగన్‌కు మించిన మహానటులు లేరని విమర్శించారు. చంద్రబాబు మహానాడులో ప్రకటించి న మినీ మేనిఫెస్టోతో వైసిపిలో వణుకు పట్టుకుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అధికారం తెలుగుదేశం పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు.

సచివాలయం అద్దె చెల్లించాలి

చిలమత్తూరు : తమ ఇంటి భవనాలలో సచివాలయం నిర్వహిస్తూ మాకు ఎలాంటి అద్దె చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అద్దె వెంటనే చెల్లించాలని కోరుతూ చిలమత్తూరు సచివాలయం-2, సచివాలయం 3 కు సంబందించిన భవన యాజమానులు రామక్రిష్ణరెడ్డి,ఆదినారాయణరెడ్డి లు సోమవారం మండల స్పందన కార్యక్రమంలో వినతీ పత్రం అందజేశారు.తమకు మొత్తం అద్దెను చెల్లించి ఆదుకోవాలని లేకపోతే భవనాన్ని ఖాళీ చెయించల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత

ఇటుక బట్టీలకు తరలిస్తున్న కలప.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-రొద్దం

మండలంలో నిత్యం పెద్ద పెద్ద వృక్షాలు నేలకూల్చి ఇటుక బట్టీలకు తరలిస్తున్నా అడిగేవారే కరువయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టపగలే వృక్షాలను నరికి నేలమట్టం చేసి వాటితో లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఒక చెట్టు నరకాలంటే అనేక నిబంధనలు ఉన్నాయి. అంతేకాకుండా అటవీ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరి. కానీ ఏ అనుమతి లేకుండానే ప్రతిరోజూ వందల సంఖ్యలో చెట్లను నేల మట్టం చేస్తున్నారు. మండల కేంద్రంలో 20 నుంచి 30 ఇటుక బట్టీలు ఉన్నాయ. వాటి నిర్వాహకులు ఎక్కువగా చింత, వేప, కానుగ, జాలి చెట్లను నరికి ఆ కలప ద్వారా బట్టీల్లో ఇటుకలను కాల్చి సొమ్ము చేసుకుంటున్నారు. అంతేకాకుండా ఇటుక బట్టీల వారు ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్నా మండల అధికారులు కానీ అటవీ అధికారులు కానీ ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం.

చెట్లను నరికి ఇటుక బట్టీల వద్ద ఉంచిన కలప

బిల్లుల చెల్లింపులో నిర్లక్ష్యం తగదు

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్

కొత్తచెరువు: జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, పుట్టపర్తి పట్టణ సిపిఎం కార్యదర్శి బ్యాల అంజి పేర్కొన్నారు. జగనన్న కాలనీలో 30% పైబడి ఇళ్ల నిర్మాణం పూర్తయిన ఉపాధి హామీ పథకం కింద చెల్లించే బిల్లులు విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్కో గృహానికి రూ. 24వేలు దశలవారీగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయాలన్నారు ఈ విషయంపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదన్నారు. మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కల సాగు చేసిన రైతులకు దశల వారిగా బిల్లులు వేయాలి బిల్లులు వేయకపోవడం వల్ల రైతులు కార్యాలయాలు చుట్టూ తిరిగి అలసిపోతున్నారు ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే బిల్లులు చెల్లించాలని చెల్లించలేని పరిస్థితుల్లో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముత్యాలు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్‌కు నివాళి

బత్తలపల్లి : ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా సోమవారం సంస్థ డైరెక్టర్లు, సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. బత్తలపల్లిలోని ఫాదర్ ఘాట్‌ను పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇంటింటా చెట్టు ఊరంతావనం కార్యక్రమంలో భాగంగా కొబ్బరి మొక్కలు నాటారు. సంజీవపురం, సూర్యచంద్రాపురం గ్రామాల్లో ఫాదర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డైరెక్టర్లు దశరథరాముడు, సాగరమూర్తి, వంశీ, తదితరులు బత్తలపల్లిలోని ఘాట్ వద్ద నివాళులర్పించారు. రీజనల్ డైరెక్టర్ ప్రమీల, ఏటిఎల్ రుక్మాంగద, మెడికల్ డైరెక్టర్ ప్రవీణకుమార్, మేనేజర్ హనుమంత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఆర్డిటీ ఫీల్డ్ కార్యాలయంలో సిబ్బంది కొబ్బరి మొక్కలు పంపిణీ చేశారు. "ఇంటింటా చెట్టు ఊరంతావనం" కార్యక్రమంలో భాగంగా ఆర్డిటి సిబ్బంది తాడిమర్రి, బత్తలపల్లి మండలాల్లో 5,450 కొబ్బరి మొక్కలను పంపిణీ చేయగా వాటిని ఆయా ప్రదేశాల్లో నాటుకున్నారు. కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది ఎస్టిఎల్ మధుసూదన్, సద్గుణ, సిఓలు తిమ్మరాజు, వెంకటేశ్, శివాజీ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కొబ్బరి మొక్క నాటుతున్న ఆర్డిటి సిబ్బంది

కొబ్బరి మొక్కలు పంపిణీ

కొత్తచెరువు : ఫాదర్ ఫెర్రర్ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డిటి కార్యాలయంలో ఆసక్తి గల ప్రజలకు ఏటీఎల్ సుధాకర్ కొబ్బరి మొక్కలను పంపిణీ చేశారు. అలాగే మండల వ్యాప్తంగా 2700 మొక్కలను పంపిణీ చేసి మొక్కలను సంరక్షించాలని ప్రజలకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై లింగన్నతో కలిసి ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోలీసులు, ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు.ఆర్‌డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ వర్ధంతి పురస్కరించుకుని సోమవారం స్థానిక గ్రంథాలయంలో అధికారి జయరాం అధ్వర్యంలో ఫెర్రర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠకులు మహమ్మద్, ప్రభాకర్, రామాచారి, సత్యనారాయణ, ఆంజనేయులు, మున్నీర్, తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలి

ధర్మవరం టౌన్ : 2022 ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేవీ రమణ, గౌరవాధ్యక్షులు మహదేవులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో వారు ఆర్డీఓ తిప్పే నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల రైతులు పంటలు నష్టపోయారన్నారు. పండిన పంటలకు గిట్టుబాటుధర కల్పించడంలో "ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు విజయభాస్కర్, చేనేత కార్మికుడు గంగాధర్, గిరిజన సంఘం నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

కదిరి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల అక్కమ్మ బురుజు సమీపంలో కుటాగుళ్ల గ్రామానికి చెందిన రమేష్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.విషయం తెలిసిన వెంటనే రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

ఉరేసుకుని వృద్ధుడు...

పరిగి: మండల పరిధిలోని కాలువపల్లికి చెందిన నారాయణప్ప(64) సోమవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నారాయణప్ప బేల్దారి పని చేస్తూ జీవనం సాగించేవా డు. ఆర్యోగం సరిగా లేక జీవనాధారం కోల్పోవడంతో కుటుంబ పోషణ భారమైంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు.

ఆలయంలో చోరీ

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని నారప్పగారిపల్లెలో వెలసిన మల్లురమ్మ ఆలయంలో చోరీ జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు రమణారెడ్డి, సానే శివారెడ్డి, వెంకటేష్ పేర్కొన్నారు. వారు సోమవారం మాట్లాడుతూ ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయంలోకి ప్రవేశించి హుండీని పగలగొట్టి అందులోని నగదు, సిసి కెమెరాలు, రికార్డింగ్ మానిటర్ మైక్ సెట్‌కు సంబంధించిన వస్తువులను ఎత్తుకెళ్లారని తెలిపారు. ఉదయం ఆలయానికి వెళ్లిన పూజారి అక్కడి పరిస్థితిని చూసి చోరీ జరిగినట్లు గుర్తించాడన్నారు. పూజారి ఇచ్చిన సమాచారంతో తాము వెళ్లి పరిశీలించామన్నారు. విషయం తెలిసిన వెంటనే ఎస్సై గోపి ఆలయానికి చేరుకుని తనిఖీ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా డోలా రాజారెడ్డి జన్మదిన వేడుకలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని 27వ వార్డ్ వైసిపి ఇన్‌ఛార్జి డోలా రాజారెడ్డి 46వ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రియాంక నగర్‌లోని డోలా రాజారెడ్డి నివాసంలో 27వ వార్డు ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు మధ్య డోలా రాజారెడ్డి కేక్ కోశారు. అనంతరం 27 వార్డ్ కౌన్సిలర్ డోలా ఓబులమ్మ, రాజారెడ్డి దంపతుల ను వైసిపి నాయకులు, కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, డోలా రాజారెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

రాజారెడ్డి దంపతులను సన్మానిస్తున్న అభిమానులు

'జగనన్న సురక్ష'పై అవగాహన

పుట్టపర్తి రూరల్: స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి మండలంలో తహశీల్దార్, ఎంపీడీవోలను రెండు టీములుగా ఏర్పరిచి మండలంలోని సచివాలయాలను సందర్శించి ప్రభుత్వ పథకాలతో పాటు, వారికి అందాల్సిన 9 రకాల సర్టిఫికెట్లను అక్కడకక్కడే మంజూరు చేసేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కూడా ఛైర్‌పర్సన్ లక్ష్మీనరసింహ గంగాద్రి, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, సిఎస్‌డిటి షబ్నం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరిగి : మండల వ్యాప్తంగా జులై 1 నుంచి 28 వరకు అన్ని పంచాయతీల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించేందుకు పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీడీవో సరస్వతి సూచించారు. స్థానిక బీరలింగేశ్వర స్వామి కల్యాణ మండపం లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె వారికి దిశా నిర్దేశం చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కొత్తచెరువు : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తచెరువుకు చెందిన కురుబ రమణమ్మ మృతి చెందగా భర్త సూర్యనారాయణ, కూతురుకు తీవ్రంగా గాయపడి బెంగళూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో గూడా వెంకటేష్, గూడా శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20 వేలు అందజేశారు.

గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

బత్తలపల్లి : క్రీడా పోటీల్లో గెలుపు, ఓటమిలను సమానంగా ఆస్వాదించాలని టోర్నమెంట్ నిర్వాహ కులు బోయపాటి అనంతబాబు, బోయపాటి రమేష్ పేర్కొన్నారు. బోయపాటి సాయినాథ్ జ్ఞాపకార్థం మండల పరిధిలోని అనంతసాగరం గ్రామంలో 10 రోజులుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. సోమవారం మాల్యవంతం, అనంతసాగరం గ్రామాల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అనంతసాగరం విజేతగా నిలిచింది. దీంతో నిర్వాహకులు అనంతసాగరం జట్టుకు రూ. 20,116 నగదుతో పాటు ట్రోఫీ, మాల్యవంతం జట్టుకు రూ.10,116 నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు.

విజయవాడ సమావేశానికి హాజరైన 'గుండుమల'

మడకశిర: టిడిపి అధినేత చంద్రబాబు ఆధ్వర్యంలో విజయవాడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ' సమావేశానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి హాజరయ్యారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర ప్రారంభోత్సవం సందర్భంగా ఈ సమావేశం నిర్వహించారు.

బాధ్యతలు చేపట్టిన ఎంఈవో

కొత్తచెరువు : మండల రెండవ ఎంఈఓగా జయచంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గుత్తిలో ఉర్దూ పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ పదోన్నతి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

బత్తలపల్లి :విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం "జగనన్న ఆణిముత్యాలు" పథకాన్ని ప్రవేశపెట్టి నగదు బహుమతులు అందజేస్తోందని సర్పంచిలు కమతం వరలక్ష్మి, బండి సరస్వతి పేర్కొన్నారు. మండల పరిధిలోని సంజీవపురం కెజిబివిలో గాయత్రికి రూ. 3 వేలు, హరితకు రూ. 2 వేలు, మీనాక్షికి రూ. 1000 నగదును సర్పంచి కమతం వరలక్ష్మి, వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, ఎస్ఓ గుల్జార్ బేగం అందజేశారు. అలాగే రామాపురం ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులకు సర్పంచి బండి సరస్వతి, వైసిపి నాయకులు బండి వీరనారప్ప ప్రభుత్వం ఇచ్చిన నగదుతో పాటు వ్యక్తిగతంగా రూ. వెయ్యి చొప్పున అదనంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటనాయుడు, ఉపాధ్యాయులు శ్రీరాములు, రవీంద్ర, లక్ష్మీనారాయణ, మహమ్మద్ జాన్, వరదరాజులు, చంద్రశేఖర్, పిడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెనుకొండ :సీఎం జగన్ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్ కొనియాడారు. పట్టణంలోని జడ్పీ ఉర్దూ హైస్కూల్‌లో సోమవారం హెచ్‌ఎం జి.గోవింద రావు అధ్యక్షతన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి ఉమర్‌ఫరూక్ విద్యార్థులు ఆఫ్సానకు రూ. 3వేలు, అమ్రీన్‌కు రూ. 2వేల, ఫైజాన్‌కు రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ సునీల్, వార్డ్ కౌన్సలర్ ఫర్జీయా, కౌన్సిలర్లు రఘు నాథ రెడ్డి, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: మండలం పరిధిలోని గౌనిపల్లి జడ్పీ హైస్కూల్‌లో సోమవారం పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మోహన్‌రెడ్డి, గ్రామ సర్పంచి మకాం వెంకట రమణ మెడల్, ప్రశంసాపత్రం, నగదు అందజేశా రు. అందులో భాగంగా అశ్వనికి రూ. 3వేలు, గణేష్‌కి రూ. 2వేలు, కార్తీక్ కు రూ. 1000 నగదు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ కేశప్ప, ఉపాధ్యాయ బృందం, సిఆర్‌పి వెంకటేష్, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న అధికారులు